ప్రజాశక్తి
మంగళవారం 14 ఫిబ్రవరి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఆరిపోయిన చీకటి దీపం

మృతురాలు ఎస్తేర్ రాణి (ఫైల్)

కత్తితో నరికి అంధురాలిని హతమార్చిన దుండగుడు

ప్రజాశక్తి-తాడేపల్లి

అంధ యువతిని కత్తితో నరికి హత్య చేశాడో దుర్మార్గుడు. అంతకు ముందే ఆ యువతితో అసభ్యంగా ప్రవర్తించిన నేపథ్యంలో ఆమె తల్లి నిలదీసింది. తల్లి ఇంట్లో నుంచి బయటకు వెళ్లగానే యువతిని దారుణంగా హతమార్చాడు. తాడేపల్లి పట్టణంలో, సిఎం నివాసానికి సమీపంలోని ఎన్‌టిఆర్ కట్టపై ఆదివారం రాత్రి చోటుచేసుకున్న ఘటనపై వివరాల ప్రకారం..

ఎన్‌టిఆర్ కట్టపై నివాసం ఉండే నాగపోగు దయానందరాజు అలియాస్ కుక్కల రాజుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. అతని వేధింపులు తట్టుకోలేక పిల్లలు సహా భార్య పుట్టింటికి వెళ్లింది. ఇతని ఇంటికి సమీపంలో రోడ్డుకు అవతల వైపు వంగా ఎస్తేర్‌రాణి (17) కుటుంబం నివాసం ఉంటోంది. ఎస్తేర్ రాణి పుట్టుకతోనే అంధురాలు కావడంతో ఆమె తల్లే కుటుంబాన్ని పోషిస్తోంది. ఇళ్లల్లో పని చేయడానికి ఎస్తేర్‌రాణి తల్లి ఆదివారం రాత్రి బయటకు వెళ్లింది. ఒంటరిగా ఉన్న ఎస్తేర్‌రాణితో

2లో

ఐద్వా నిరసన

దయనందరాజును కఠినంగా శిక్షించాలని ఐద్వా, సిపిఎం డిమాండ్ చేశాయి. విషయం తెలిసిన వెంటనే ఐద్వా నాయకులు శ్రీనివాసకుమారి, పి.గిరిజ, డి.విజయలక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అక్కడి నుంచి విజయవాడ ప్రభుత్వాస్పత్రికి వెళ్లారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సోమవారం రాత్రి సుందరయ్య నగర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. మాజీ ఎంపిటిసి కె.ఉషారాణి మాట్లాడుతూ నిందితునిపై కఠిన చర్యలతో పాటు మృతురాలి కుటుంబానికి ఆర్థికంగానూ సాయం చేయాలని డిమాండ్ చేశారు. మహానాడు, ఇతర ప్రాంతాల్లో పెచ్చరిల్లుతున్న డ్రగ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుని మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. నిరసనలో ఐద్వా నాయకులు కె.విజయమ్మ, ఎం.సుధ, కె.బేబీ, భ్రమరాంబ, విజయ, అరుణ, లక్ష్మీ పాల్గొన్నారు.

రూ.10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం 2లో

లంక భూముల లీజు ఐదేళ్ల పొడిగింపు

2 లో

410 మందికి లీజు పట్టాలివ్వడానికి జిల్లా స్థాయి కమిటీ అమోదం

మ్యాప్‌ల ద్వారా భూముల వివరాలు కలెక్టర్‌కు తెలియజేస్తున్న అధికారులు

పోయిన దానికి 12 శాతం కలిపిస్తాం

- రైతులకు యూనియన్ బ్యాంకు ఎజిఎం హామీ
- రెంటపాళ్ల బ్రాంచ్‌లో మాయమైన బంగారంపై చర్చలు

2 లో

మార్కుల టాంపరింగ్ కేసులో నిందితుడు అరెస్టు 2లో

గుంటూరులో కాంగ్రెస్ పాదయాత్ర

2 లో

అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నామన్న పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

మార్కుల టాంపరింగ్ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో పరిధిలో మార్కుల ట్యాపరింగ్ కేసులో నిందితుడు వి.సురేంద్రనాథ్‌ను అరెస్ట్ చేసినట్లు పెదకాకాని సిఐ సురేష్ బాబు తెలిపారు. ఈ మేరకు వివరాలను పెదకాకాని పోలీస స్టేషన్‌లో సోమవారం వెల్లడించారు. నిందితుడు చలపతి ఇంజినీరింగ్ కాలేజీలో తాత్కాలిక ఉద్యోగిగా పని చేస్తు న్నాడని, ఆ కాలేజీలో చదివే 37 మంది విద్యార్థుల మార్కులు టాంపరింగ్ చేశాడని తెలిపారు. వీరిలో 29 మంది విద్యా ర్థులకు 41 సిఆర్‌పిఎస్ కింద ఇప్పటికే నోటీసులిచ్చా మని, ఎనిమిది మంది పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ అక్రమాలు ఇంజినీరింగ్ చివరి సంవత్సర పరీక్షల్లో జరిగినట్లు చెప్పారు.

గుంటూరులో కాంగ్రెస్ పాదయాత్ర

అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నాం

పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా గుంటూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పాదయాత్ర చేశారు. స్థానిక పాత గుంటూరు నందివెలుగు రోడ్ నుంచి లాలాపేట హిమని సెంటర్ వరకు సాగిన పాదయాత్రలో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో రుద్రరాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. అమరావతి రాజధాని కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే అమరావతిని రాజధానిగా చేయగల సమర్థత కలిగి ఉందని అన్నారు. అమరావతి రాజధాని విషయంలో సుప్రీం కోర్టులో తమ పార్టీ స్పష్టమైన వైఖరితో అఫిడవిట్ దాఖలు చేసిందని చెప్పారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం ఉద్యమిస్తామన్నారు. అమరావతిని నిర్వీర్యం చేసి, రాజధాని రైతులకు, రైతుకులీలకు వైసిపి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. దేశంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్లకు అప్పగించడంలో మోడీ ఘనత వహించారని, మోడీ ప్రయాణాలకు విమానాశ్రయాలు కూడా ఆదాని చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. యాత్రలో కాంగ్రెస్ నాయకుల వి.శ్రీనివాసరెడ్డి, ఖరీం, కె.వినయ్ కుమార్, కె.రమాదేవి, షేక్ ఉస్మాన్ పాల్గొన్నారు.

ఘటనా స్థలంలో మృతుడు వెంకటేశ్వర్లు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-నరసరావుపేట

వేగంగా వస్తున్న తుఫాన్ వాహనం అదుపు తప్పి ఆటో పైకి దూసుకుపోవడంతో యువ కుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పెద్దరెడ్డిపాలెంకు చెందిన వెంకటేశ్వర్లు (20) ఆటోడ్రైవర్ గా పని చేస్తూ కుటుంబానికి అండగా ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున తన సోదరి శ్రీలక్ష్మిని ట్యూషన్ కు తీసుకువెళ్లేందుకు ఆటోలో ఎక్కించుకొని ములకలూరులో వదిలిపెట్టాడు. తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో పెద్దరెడ్డిపాలెం శివారులోకి వెళ్లే సరికి వేగంగా ఎదురుగా వస్తున్న తుఫాన్ వాహనం అదుపు తప్పి ఆటో ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్.ఐ బాల నాగిరెడ్డి తెలిపారు. ఏరియా హాస్పిటల్ లో ఉన్న వెంకటేశ్వర్లు మృతదేహాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు సందర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

టిబి రోగులను దత్తత తీసుకోవడానికి కల్లెర్ స్థాయి నుండి సచివాలయం సిబ్బంది స్థాయి వరకూ ముందుకు రావడం సంతోషకరమని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. కలెక్టరేట్‌లోని ప్రధానమంత్రి టిబి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన క్షయ మిత్ర పౌష్టికాహార కిట్లను కలె క్టరేట్‌లోని స్పందన హాలులో సోమవారం పంపిణీ చేశారు. జిల్లాలో 1741 మంది టీబీ బాధితులను గుర్తించామని, వారికి పౌష్టికాహార కిట్ల కోసం నిశ్చయమిత్ర కార్యక్రమం ద్వారా 1243 మంది దాతలు ముందుకు వచ్చారని తెలిపారు. అందులో సుమారుగా 1100 మంది సచివాలయ సిబ్బంది నుంచి జిల్లా కలెక్టర్ వరకు వారి స్తోమతను బట్టి ఒకటి నుంచి పది మంది వరకు దత్తత తీసుకున్నారని చెప్పారు. ప్రజాప్రతినిధులు కూడా కొంతమందిని దత్తత తీసుకున్నారన్నారు. రూ.700 విలువ చేసే కిట్లలో బియ్యం, కందిపప్పు, వేరుశనగ పప్పు, గోధుమపిండి, నూనె, రాగిపిండి, పెసలు ఇస్తున్నట్లు చెప్పారు. కిట్లు తీసుకున్న వాళ్లందరూ ప్రణాళిక బద్ధంగా నెల రోజులపాటు వాటిని తిని వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవాలన్నారు. ఇంకా దాతలెవరైనా ఉంటే స్థానిక వైద్యాధికారిని సంప్రదించాలని కోరారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి శోభారాణి, డాక్టర్ నాగపద్మజ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పల్నాడు కలెక్టర్ శివశంకర్ లోతేటి తదితరులు

ఆరిపోయిన చీకటి దీపం

(మొదటి పేజీ తరువాయి)

దయానందరాజు అసభ్యంగా ప్రవర్తించాడు. పని నుంచి ఇంటికి వచ్చిన తల్లికి ఈ విషయాన్ని ఎస్తేర్‌రాణి వివరిం చింది. దీంతో ఆమె దయానందరాజు ఇంటికి వెళ్లి నిలదీయగా.. అటువంటిదేమీ లేదని, తనకు చెల్లిలాంటిదని నమ్మబలి కాడు. కొద్దిసేపటికి ఎస్తేర్‌రాణి తల్లి పెరుగు ప్యాకెట్ కోసం సమీపంలోని దుకా ణానికి వెళ్లింది. అప్పటికే అదును కోసం ఎదురు చూస్తున్న దయానందరాజు వేట కొడవలితో ఎస్తేర్ రాణిని విచక్షణా రహి తంగా నరికి పరారయ్యాడు. తాను వెళ్లే టప్పుడు బొమ్మతో ఆడుకుంటున్న కూతురు రక్తపు మడుగులో ఉండటాన్ని చూసిన తల్లి పెద్దగా అరవడంతో స్థానికులు వచ్చి ఎస్తేర్ రాణిని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే యువతి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరిం చారు. ఘటనా స్థలిని పరిశీలించిన పోలీ సులు మారణాయుధాన్ని స్వాధీనం చేసు కున్నారు. దయానందరాజును సోమవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు.

నేరమయ జీవితం

దయానంద రాజు స్థానిక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డంతోపాటు గం జాయి, ఇతర మత్తు పదార్థాలు తాగడం, వాటి క్రయవిక్రయాలు చేయడం వంటి వాటికి పాల్పడుతున్నాడు. తాడేపల్లి పోలీస స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేసే వెంకటేశ్వరరావుపై దాడి చేశాడు. ఓ మహిళపై గొడ్డలితో దాడి చేశాడు. అయినా పోలీసులతో సన్నిహిత సంబంధాలు కొనసాగించేవాడు.

పోలీస్ బందోబస్తు

మృతురాలి ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సిఎం నివాసం ఇక్కడికి సమీపంలోనే ఉండడంతో డిఎస్‌పి, సిఐ, ఎస్‌ఐతో పాటు సుమారు 200 మంది పోలీసులు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. మహిళా సంఘాలు ఆందోళన చేపడతారనే సమాచారం నేపథ్యంలో అడుగడుగునా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఇంటికి తేవాలని బంధువులు భావిస్తుం డగా అటునుండి అటే అంత్యక్రియలు పూర్తి చేయించడానికి పోలీసులు ప్రయ త్నిస్తున్నట్లు తెలిసింది.

పోలీసులు స్వాధీనం చేసుకున్న నిందితుడు ఉపయోగించిన కత్తి

కఠినంగా శిక్షించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలో ఎన్టీఆర్ కట్టపై ఆదివారం రాత్రి అంధ యువతిని హత్యచేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి నష్టపరిహారంతోపాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో మృతురాలి కుటుంబీకులను పరామర్శిస్తున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి, సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసకుమారి

రూ.10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం

మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఐద్వా, తెలుగు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సిఎం ప్రకటించారు. ఈ విషయాన్ని ఆందోళన వద్దకు వచ్చిన ఇన్‌ఛార్జి తహశీల్దార్ రాంప్రసాద్ తెలిపారు. ఈ మొత్తాన్ని మృతురాలి కుటుంబానికి త్వరలోనే ఇస్తామని చెప్పారు. వారికి ఇళ్ల స్థలం లేకపోతే దాన్నీ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆందోళనలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి, సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసకుమారి, పట్టణ అధ్యక్షులు డి.విజయలక్ష్మి, కార్యదర్శి పి.గిరిజ, తెలుగు మహిళా సంఘం పట్టణ అధ్యక్షులు కుసుమ కుమారి పాల్గొన్నారు.

ఘటనా స్థలిలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

లంకభూముల లీజు ఐదేళ్లు పొడిగింపు

ప్రజాశక్తి - గుంటూరు

రెవెన్యూ శాఖ గతేడాది డిసెంబర్ 30న జారీ చేసిన జీవో 799 ప్రకారం కృష్ణానది పరివాహక ప్రాంతంలో లంక భూములు సాగు చేసుకుంటున్న వారికి ఐదేళ్ల లీజుకిచ్చేందుకు గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి కమిటీ అమోదం తెలిపింది. లంక భూముల లీజు పొడిగింపుపై కలెక్టర్ అధ్య క్షతన కలక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, కృష్ణానది రిజర్వ్ కన్జర్వేటివ్ ఈఈ కృష్ణారావు, కొల్లిపర తహశీల్దారు నాంచారయ్య పాల్గొన్నారు. కొల్లిపర మండలంలో, బొమ్ముువానిపాలెం, అన్నవరం గ్రామ పరిధిలో నదీ పరివాహక ప్రాంతంలోని లంక భూములు, వాటిని సాగు చేస్తున్న వారి వివరాలు, వరదనీటి ప్రవాహం వల్ల లంక భూములకు ఉత్పన్నమయ్యే సమస్యలు, భూముల క్లాసిఫికేషన్ తదితర వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొల్లిపర మండలంలోని బొమ్ముువానిపాలెంలో 182.56 ఎకరాలను 228 మంది, అన్నవరంలో 65.32 ఎకరాలను 182 మంది సాగు చేసుకుంటున్నట్లు గుర్తించామన్నారు. లంక భూములు సాగు చేసుకుంటున్న వారికి భూములను ఐదేళ్లకు లీజు పట్టా ఇవ్వాలని రెవెన్యూ శాఖ జీవో జారీ చేసినట్లు చెప్పారు. జీవోలోని మార్గదర్శకాల ప్రకారం కొల్లిపర మండలం బొమ్ముువానిపాలెం, అన్నవరం గ్రామాల్లోని 247.88 ఎకరాల విస్తీర్ణంలో లంక భూములు సాగు చేసుకుం టున్న ఎస్టీలు 32 మంది, ఎస్సీలు 328 మంది, బీసీలు ఆరుగురు, ఓసీలు 44 మంది, మొత్తం 410 మందికి లీజు పట్టా లివ్వడానికి ప్రతిపాదనను జిల్లా స్థాయి కమిటీ అమోదించిందన్నారు.

పోయిన దానికి 12 శాతం కలిపిస్తాం

- రైతులకు యూనియన్ బ్యాంకు ఎజిఎం హామీ
- రెంటపాళ్ల బ్రాంచిలో మాయమైన బంగారంపై చర్చలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బ్యాంకులో పోయిన బంగారానికి అదనంగా 12 శాతం కలిపి చెల్లిస్తామని బాధిత రైతులకు యూనియన్ బ్యాంక్ ఎజిఎం జై జీవన్ హామీ ఇచ్చారు. మండలంలోని రెంటపాళ్ల యూనియన్ బ్యాంక్‌లో రైతులు తనఖా పెట్టిన బంగారం మాయమైన నేపథ్యంలో రైతులు కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నారు. మాయ మైన బంగారానికి బదులుగా ఆ బం గారం ధరను చెల్లి స్తామని వారం రోజుల క్రితం బ్యాంకు డిజిఎం హామీనిచ్చారు. అయితే తరుగు తీసేస్తామని మెలిక పెట్టడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో బ్యాంకు ఎజిఎం జై జీవన్ సోమవారం సాయంత్రం రెంటపాళ్లకు వచ్చి బాధిత రైతులతో చర్చించారు. మాయమైన బం గారం ధరతో పాటు అదనంగా 12 శాతం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. డబ్బులు చెల్లించే సమయంలో ధర ఎక్కువ ఉంటే పెరిగిన ధరను పరిగణన లోకి తీసుకుని ధర చెల్లిస్తామని చెప్పారు. ఒకవేళ ధర తగ్గితే బంగారం తనఖా పెట్టినప్పుడు ధర ఎక్కువ వుంటే ఆ ధరను చెల్లిస్తామని చెప్పారు. ఈ ప్రతిపాదనకు రైతులు అంగీకరించారు.

ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ రవి శంకర్ రెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జి.బిందుమాధవ్, డిఎస్పీలు విజయభాస్కరరావు , జయరాం ప్రసాద్, ఆదినారాయణ,సీఐ సుభాషిణి, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

'స్పందన'లో అర్జీదారులతో మాట్లాడుతున్న పల్నాడు ఎస్పీ రవి శంకర్ రెడ్డి

ఇల్లు కూల్చి స్థలం ఆక్రమించాలని చూస్తున్నారు

కరోనా సమయంలో తమ కుటుంబం అనారోగ్య పరిస్థితుల రీత్యా తాము నివసిస్తున్న ఇంటి ప్రాంగణంలోని 4 సెంట్ల స్థలానికి సంబంధించిన పత్రాలను సత్తెనపల్లికి చెందిన వడ్డీ వ్యాపారి వద్ద తనఖా పెట్టి రూ.5.50 లక్షలు తీసుకున్నానని, ఆ స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్నాడని ముప్పాళ్ల మండలం మాదల గ్రామానికి చెందిన గుర్రపుసాల ఆంజనేయులు ఫిర్యాదు చేశారు. ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తున్నానని, కొన్ని నెలల క్రితం దౌర్జన్యంగా వడ్డీ వ్యాపారి తన ఇంటిపైకి వచ్చి సామాను బయటకు విసిరేసి ఇల్లు కూల్చివేశారని చెప్పారు. ఇదేమని ప్రశ్నిస్తే తనఖా కాదు పెట్టింది, రిజిస్ట్రేషన్ చేశారని బెదిరిస్తూ రూ.14 లక్షల విలువ చేసే ఆ స్థలాన్ని ఆక్రమించాలని అన్నారు. ఈ విషయమై ముప్పాళ్ల పోలీస్ స్టేషన్‌లో ఇటీవల స్పందనలో ఫిర్యాదు చేసినా ఫలితం లేక పోవడంతో మళ్ళీ ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. వడ్డీ వ్యాపారికి ఇవ్వాల్సిన డబ్బులు ఇస్తానని తన స్థలం తనకు ఇప్పించాలని ఆ ఫిర్యాదులో కోరారు.

అన్యాయంగా దాడి చేశాడు

హోటల్‌లో పని చేసుకుంటూ జీవనం సాగించే తనను సమీపంలో ఉండే మంగయ్య అన్యాయంగా దాడి చేసి గాయపరిచాడని పిడుగురాళ్ల పట్టణంలోని లెనిన్ నగర్ కు చెందిన కె.శివమ్మ ఫిర్యాదు చేశారు. మంగయ్య కుమార్తె కాపురం చెడిపోవడానికి తనకు ఎటువంటి సంబంధం లేకపోయినా తాను తప్పుడు మాటలు చెబుతున్నానన్న నెపంతో కర్రతో కొట్టి గాయపరిచాడని తెలిపింది. దీనిపై పిడిగురాళ్ల పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఫిర్యాదు చేసింది.

నిర్మాణం చేపడితే చంపేస్తామంటున్నారు..

ఇంటి పక్కనే నివాసం ఉండే సమీప బంధువులు తనకు చెందిన స్థలంలో వారికి బాట ఉందంటూ దౌర్జన్యం చేస్తున్నారని మండల కేంద్రం కారంపూడికి చెందిన బొమ్మిన సాంబయ్య ఫిర్యాదు చేశారు.తనకు చెందిన పాత ఇంటిని కుమార్తెకు ఇచ్చానని, దానిని కూల్చి వేసి నూతన ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన ముహూర్తం పెట్టుకుంటే ఆ సమయంలో ఎటువంటి కారణం లేకపోయినా తమను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి ముహూర్త సమయం ముగిశాక వదిలి పెట్టారని చెప్పారు. ఈ విషయమై ఆరా తీయగా తమ సమీప బంధువులు బొమ్మిన సీతయ్య, బొమ్మిన ప్రభాకర్‌లు ఈ పని చేశారని, తన స్థలంలో వారి బాట ఉందనేందుకు ఎటువంటి ఆధారాలు లేవని చెప్పారు. ఇంటి నిర్మాణం చేపడితే చంపేస్తామని వారు బెదిరిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వ్యాపారి పరారీపై ఫిర్యాదు

ఇటీవల తమ గ్రామానికి చెందిన 30 మందికి పైగా రైతుల వద్ద రూ.18 లక్షలు విలువైన ప్రత్తిని గుంటూరుకు చెందిన వ్యాపారి కన్నా రామయ్యకు ఇప్పించానని, ఆ తర్వాత ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో పలుమార్లు ఇంటికి వెళ్లగా తాళం వేసి ఉంటోందని అచ్చంపేట మండలం కస్తల గ్రామానికి చెందిన రైతులకు,వ్యాపారులకు మధ్యవర్తిగా వ్యవహరించే సిహెచ్ వెంకటేశ్వర్లు (రవి) ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వ్యాపారితో తమకు సంబంధం లేదు తీసుకున్న డబ్బులు చెల్లించాల్సిందేనంటూ తమ గ్రామానికి చెందిన రైతులు తనపై ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. పరారీలో ఉన్న వ్యాపారి గురించి విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

వేధింపులపై ఫిర్యాదు

అదనపు కట్నం కోసం భర్తతో సహా అత్తింటి వారు తమ కుమార్తెను వేధిస్తున్నారని పిన్నెల్లి గ్రామానికి చెందిన మరియమ్మ, ఏనం దంపతులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. రెండేళ్ల క్రితం పిడుగురాళ్లకు చెందిన విజయ్‌కుమార్ సియోన్ కుమారి దంపతుల కుమారుడు కొమ్ము మర్రిబాబు కు తమ కుమార్తెను ఇచ్చి వివాహం చేశామని, అప్పట్లో రూ.3 లక్షల నగదు కొంత బంగారం కట్నంగా ఇచ్చినట్లు చెప్పారు. భర్తతో సహా అత్తింటి వారు వేధింపులకు పాల్పడుతున్నారని, ఈ ఘటనపై మాచవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు. నరసరావుపేట గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో తన భర్తపై కేసు పెట్టారని, తమ కుమార్తె మేరీ తమ వద్ద ఉంటుందని న్యాయం చేయాలని కోరారు.

ప్రేమ పెళ్లి.. వదిలించుకోవాలని చూస్తున్నాడు

2021లో అబ్బూరు గ్రామానికి చెందిన యువకుడు ఆరేటి మల్లికార్జున్, తాన పెద్దలకు చెప్పకుండా ప్రేమవివాహం చేసుకున్నామని, పెళ్లి అయిన దగ్గర నుండి నిత్యం మద్యం తాగి వచ్చి కొడుతుండేవాడని, అడ్డువచ్చిన అతని తల్లి సీతారావమ్మను కూడా కొట్టేవాడని సత్తెనపల్లి 30 వ వార్డుకు చెందిన షేక్ గౌసియా పర్వీన్ ఫిర్యాదు చేశారు. గర్భవతిగా ఉన్న సమయంలో అనారోగ్యం పాలు కావడంతో పుట్టింటికి వచ్చానని, పాప పుట్టిందని చెప్పారు. బిడ్డను చూడకపోగా తన భర్త మద్యం సేవించి వచ్చి కొడుతున్నాడని వాపోయింది. తనను వదిలించుకోవాలని చూస్తున్నాడని ఆ ఫిర్యాదులో పేర్కొంది. అప్పట్లో సత్తెనపల్లి పోలీసులను రక్షణ కల్పించాలని కోరగా పెద్దలతో మాట్లాడారని, సఖ్యత కుదరలేదని తెలిపింది.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 1,44,700
మిర్చి ఎగుమతి	: 1,23,744
మిర్చి నిల్వ	: 91,441

మిర్చి ధరలు

	రూపాయలలో
334	7,000 - 20,000
నెం.5	7,500 - 20,000
273	15,000 - 20,000
341	7,500 - 22,000
4884	15,000 - 17,500
సూపర్ 10	16,000 - 18,500
నాన్ ఎసి	
తేజ	8,000 - 19,000
బడిగి	8,000 - 25,000
దేవనూరు డీలక్స్	14,500- 24,500
తాలుకాయలు	4,000 - 12,500

అదుపుతప్పిన లారీ - ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని గణపవరంలోని చెన్నై-కలకత్తా జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం జరిగింది. ఇసుక లోడుతో వస్తున్న లారీ, సిఆర్ కాలేజ్ సమీపంలోకి రాగానే స్కూల్ బస్సు గణపవరంలోకి వెళ్లేందుకు రావడంతో అదుపుతప్పిన లారీ పక్కనే ఉన్న టీ స్టాల్ లోకి దూసుకుపోయింది. దీంతో అక్కడ టీ తాగుతున్న ఇద్దరు వ్యక్తుల పైకి, ద్విచక్ర వాహనాలపై దూసుకుపోయింది. టీ స్టాల్ లోపలికి వెళ్ళి విద్యుత్ హై టెన్షన్ వైర్లు కలిగిన స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ సమాచారం తెలుసుకున్న రోడ్ సేఫ్టీ సిబ్బంది అంబులెన్స్‌లో క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పరీక్షల ఒత్తిడిని అధిగమించడంపై అవగాహన

ప్రజాశక్తి-యడ్లపాడు

పరీక్షా పర్వ్-4.0లో భాగంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షల ఒత్తిడిపై అవ గాహనా కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో సోమవారం నిర్వహించారు. ఎన్‌పిసిఆర్,ఎస్‌పిసిఆర్, ఎస్‌సిఇఆర్‌టిల సౌజన్యంతో బోయపాలెం డైట్ సహకారంతో సైకాలజి లెక్చరర్ వి.శ్రీనివాసరెడ్డి నిర్వహించారు. బాలల హక్కులపై ఎస్‌సిపిసిఆర్ సభ్యురాలు బి.పద్మావతి అవగాహన కల్పించారు. బాలికల సమస్యలు-వాటిని ఎదుర్కొనే విధానాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం అమలు తీరును తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ జి.శాంతకుమారి, యడ్లపాడు ఎంఇఒ శ్రీనివాసరావు, కాంప్లెక్స్ చైర్మన్ శంకర రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.శివపార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.251/2022 O.S. 39/2015

Between: . DRS

కంఠంనేని రామమోహనప్రసాద్, తండ్రి రాజేంద్రరావు హైదరాబాద్ - పిటిషనరు / వాది

మరియు

కంఠంనేని రాజేంద్రరావు (Died) - ప్రతివాది

R7 కుర్రా పద్మలత D/o. బలరామప్రసాద్ R/o. కుర్రా శ్రీనివాసరావు C/o. కుర్రా సంతోషమ్మ, పెదవడ్లపూడి, తెనాలి రూరల్, గుంటూరు జిల్లా

పై నెంబరు దావాలో వాది ప్రతివాదిపై కాంట్రాక్టును బట్టి పైకోర్టులో దావా దాఖలు చేసియున్నారు, సదరు దావాలో ప్రతివాది అయిన కంఠంనేని రాజేంద్రరావు గారు చనిపోయినందున్న సదరు రాజేంద్రరావు గారి వారసులుగా ఐ.ఎ. 251/2022 పిటిషను దాఖలు చేయగా సదరు పిటిషనలో R7 రెస్పాండెంట్ కు LRS నోటీసు నిమిత్తం ది.16-02-2023న వాయిదా అయివున్నది. కావున సదరు R7కు 16-02-2023న ఉదయం 10.30.ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపరచుకోవలెను. లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

వల్లభనేని రామారావు
దామెర్ల శివనాగరాజు
పిటిషనరు తరుపు న్యాయవాదులు
అవనిగడ్డ

In the Court of the 1st Addl. Junior Civil Judge at Vijayawada
I.A. No. 34/2022 in O.S. No.261/2019

Between:
Yantrapati Madhavi Satyavani -Petitioner
And
Yantrapati Vijay Anand & 4 Others - Respondents

To,
Respondent No. 4,
Chenaboyina Hemantha Lakshmi
D/o. Anantha Babu, R/o. Flat No. 503, White House Apartments, Brundavan Gardens, Kandula Road, Pattabhipuram, Guntur. - Respondent No.4

Take Notice that the above petition is Posted to 03-03-2023 and you are hereby inform to appear before the Honble Court on 03-03-2023 at 10.30 Am. either in person or through an Advocate, if you fail to attend the Honble Court on that day the petition will be disposed exparte against you.

(BY Order of the Hon'ble Court)

Date:13-02-2023

A.RamaDevi,
A.Krishna Kishore,
M.V. Chiranjeevi.
Advocates,Vijayawada
Cell: 9642404053

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: BAPATLA.
H.M.O.P.no:60/2022.

Between:
Chinthala Radha Krishna
S/o Jaya Ramaiah @Siva Sankara Rao, Aged about 48 years, Hindu, R/o Sanjaya Gandhi colony, Bapatla town and Mandal, Bapatla District ....Petitioner
V/S
Chinthala Nagamani,
W/o Chinthala Radha Krishna, Aged about 44 years, Hindu,D/o Tulabandula Venkaiah,R/o Manchikala Village, Duggirala Mandal,Guntur District ......Respondent.

ఈ నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు నోటీసు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ Court వారు ప్రజాశక్తి పేపరు ద్వారా Notice Order వేసి యున్నారు. వాయిదా 06-03-2023 తేదీన అయి ఉన్నది .మీరు ఆరోజు ఉదయం 10-30 గంటలకు స్వయముగా గాని లేక ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ: 06-03-2023.

ఇట్లు
తరఫున న్యాయవాది
CH.SWOULU RAJU,
ADVOCATE , BAPATLA,
Cel:9392015440.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE : TENALI
O.S. No. 5 of 2016

Between:-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Station Road, Tenali ... Plaintiff
and
Ms. Potla Siaidaiah and Others ....Defendants

DEFENDANT -5
Mr. Potla Rajesh, S/o P.Saidaiah (late) G-1, Mamata Paradise, D.No. 10-83-1, Chenchupet, Tenali PO & Mdl, Guntur dist.
DEFENDANT -6
Ms. Potla Radhika, D/o P.Saidaiah (Late), G-1, Mamata Paradise, D.No. 10-83-1, Chenchupet, Tenali PO & Mdl, Guntur dist.
DEFENDANT -7
Ms. Potla Rajitha D/o P.Saidaiah (Late), G-1, Mamata Paradise, D.No. 10-83-1, Chenchupet, Tenali PO & Mdl, Guntur dist.

That the Plaintiff suit against Defendants and D5 to D7 evading to receive the summons from the court. As such you are here by directed appear before the court on 28-02-2023 at 10. 30 a.m. either personally of through an advocate and file your defence / objections If any. Failing which the matter will be determined in your absence.

(By order Court)

Hearing Date: 28-02-2023.

BMSD PRASAD
ADVOCATE, TENALI

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE:: GUNTUR
S.O.P.No : 1/2023

Between:
1. Kedari Sriya, D/o.Ramesh, **2.** Kedari Sneha, D/o.Ramesh both are being miniors rep.by their Grand Father& Guardian, Kedari Samba Siva Rao, S/o.Subba Rao, R/o.Door No: 16-31-10/11, 8th line Balaji Nagar, Old Guntur, Guntur. ......Petitioners
And
Life Insurance Corporation of India, Rep.by its Branch Manager, R/o. 4-16-248, S.L.N Plaza, Main Road, Amaravathi Road, Guntur City -Respondent

పై నెంబరు SOP లోని పిటీషనర్ తండ్రి గారు అయిన రమేష్ గారు జీవించియున్న కాలంలో రెస్పాండెంట్ కంపెనీలో "జీవన్ఆనంద్" Insurance Policy No. 674829948గా తీసుకున్న పాలసీ తాలూకా మెత్తము వగైరాలను పొందుటకు వారసత్వ సర్టిఫికేట్ కొరకు పై నెంబరు ఓ.పి.ని దాఖలు చేయగా సదరు పిటీషన్ పై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములు ఉంటే తెలుపుకొనవలసినదిగా కోరుచూ శ్రీకోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది: 21-02-2023 కి వాయిదా వేసినారు. ఆ రోజున ఉ.గం.10.30. ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

వాయిదా తేది: 21-02-2023

జె. శ్రీనివాసరావు,
పిటీషనర్లు తరపు న్యాయవాది, గుంటూరు,
సెల్:8142676540

నివాళులర్పిస్తున్న నాయకులు, చిన్నరాజా (ఫైల్, ఇన్‌సెట్)

సిపిఎం సీనియర్ సభ్యులు చినరాజా మృతి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని ఈస్ట్ క్రిస్టియన్ పల్లెకు చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు సాతులూరి చినరాజా (75) సోమవారం మరణించారు. ఈయనకు భార్య, కుమారుడు ఉన్నారు. 1977లో సిపిఎం సభ్యత్వం పొందని చినరాజ అనేక భూపోరాటాలు, వ్యవసాయ కార్మిక ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించారని నాయకులు తెలిపారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఎం నాయకులు సందర్శించి ఎర్రజెం డాను కప్పి జోహార్లు అర్పించారు. అంత్యక్రియలు మంగళవారం నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, ఎస్.ఆంజనేయులు నాయక్, పట్టణ కార్యదర్శి పి.వెంటేశ్వర్లు, నాయకులు ఎస్.లూథర్, ప్రభాకర్, ఎస్.బాబు, ఎస్.విజయలక్ష్మి. ఎస్.వీరబాబు, ఎస్.ప్రకాష్, బాబు, ఎస్.రవి, హనుమంతరావు, పి.శ్రీనివాసరావు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న మంత్రి విడదల రజిని తదితరులు

వేద సంస్థల డైరెక్టర్ శ్రీగిరి అంత్యక్రియలు పూర్తి

నివాళులర్పించిన ప్రముఖులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎఎంజి, వేద, ఫార్ కార్నర్స్ సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ డేవిడ్ మూడవ అల్లుడు అయిన వేద సంస్థల డైరెక్టర్ శ్రీగిరి అంత్యక్రియలు సోమవారం నిర్వహించారు. తీవ్ర గుండెపోటుకు గురైన ఆయన గత బుధవారం హైదరాబాద్‌లో మృతి చెందగా భౌతికకాయాన్ని ఆదిఆవరం రాత్రి చిలకలూరిపేటలోని గుండయ్య తోటలో గల డాక్టర్ జాన్‌డేవిడ్ ఇంటికి తెచ్చారు. ఆ ప్రాంగణంలోని నిరీక్షణ ప్రార్థన మందిరంలో సతీమణి పెర్సి స్వరూప, కుటుంబ సభ్యులు డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి, జెస్సి.యస్. బర్నాబా, డాక్టర్ జోనతన్ జాక్, గుమ్మడి శరత్ జోసెఫ్, కేజియా మహంతి, హక్స కల్యాణి, డాక్టర్ హన్నా మమత, ఇతర బంధువులు, సంస్థల సిబ్బంది ప్రార్థనలతో నివాళులర్పించారు. అనంతరం భౌతికకాయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై పోలిరెడ్డిపాలెంలో ఉన్న వేద పాఠశాలకు తీసుకువెళ్లారు. అక్కడ నుంచి జాతీయ రహదారి పక్కనున్న శ్మశాన వాటికలో ఖననం చేశారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని, మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ దంపతులు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జిడిసిసిబి మాజీ చైర్మన్ ఎం.వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ టి.సుబ్బారావు, విడదల లక్ష్మీనారాయణ, అసిస్ సంస్థ డైరెక్టర్ జాస్తి రంగారావు, సిఆర్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు చుండి విజయ సారథి, గోరంట్ల పున్నయ్య చౌదరి, వైసిపి నాయకులు విడదల గోపి, కాంగ్రెస్ నాయకులు ఎం.రాధాకృష్ణ, ప్రముఖులు ఎం.భానుప్రసాద్, ఆదినారాయణరెడ్డి, అంజిబాబు డాక్టర్ లావు సతీష్, రంగారావు, ఎన్.క్రిస్టల్‌బాబు, వ్యాపారవేత్తలు, కౌన్సిలర్లు ఉన్నారు.

పల్నాడు స్పందనకు 137 ఫిర్యాదులు

పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లోని బిఆర్ అంబేద్కర్ స్పందన హాలులో సోమవారం నిర్వహించిన 'స్పందన'లో ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జెసి ఎ.శ్యాంప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ వసంతబాబు సీకరించారు. వివిధ సమస్యలపై 137 అర్జీలు రాగా వాటిని సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్జీదార్లకు భోజనాన్ని ఏర్పాటు చేసిన లైన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ రత్నాకరం వరప్రసాద్, జీవి సూర్యనారాయణ, రవి ప్రసాద్, నాగలక్ష్మిని సత్కరించారు. తొలుత జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆయా శాఖలు చేస్తున్న పనులపై నివేదిక రూపొందించాలని చెప్పారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్, ఆర్‌టిసి అధికారులు సమన్వయంగా వ్యవహరించాలని సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు మేరకు ఈనెల 13-17 తేదీల్లో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ మేరకు పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వారి వైద్యం వల్ల కొడుక్కి ప్రాణాపాయం

తన పదేళ్ల కుమారుడికి గతేడాది అక్టోబర్ 4న జ్వరం వస్తే నరసరావుపేట పట్టణంలోని ఓ నర్సింగ్ హోంకు తీసుకెళ్లామని, అయితే వైద్యం వికటించి తన కుమారుడు ఇప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని, సదరు వైద్యునిపై చర్యలు తీసుకోవాలని నరసరావుపేట పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ పర్వీన్ కోరారు. ఆస్పత్రికి తీసుకెళ్లినప్పుడు మొదట ట్యాబ్లెట్లు ఇచ్చారని, వాటి వల్ల జ్వరం తగ్గకపోగా నోరు పూసి ఏమీ తినలేకపోయాడని, తర్వాత మందులిస్తే కళ్ల వెంట నీరు వచ్చిందని, వైద్యుణ్ణి సంప్రదించగా ఆస్పత్రిలో చేర్చుకుని వైద్యం చేశారని తెలిపారు. పలు పరీక్షలు నిర్వహించి చివరికి పిల్లవాడి గుండెలో సమస్య ఉందని, వెంటనే హైదరాబాద్ లేదా విజయవాడ తీసుకెళ్లాలని చెప్పారు. దీంతో తాను విజయవాడ తీసుకెళ్లగా గుండె సమస్యలేమీ లేనట్లు అక్కడి వైద్యులు చెప్పారని వివరించారు. కొన్ని మందుల వల్ల లివర్, ఊపిరితిత్తులు, లంగ్స్, కళ్లు తదితరాలు దెబ్బతిన్నాయని చెప్పారని అన్నారు. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో ప్రస్తుతం తన కుమారుడు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని, రక్షించుకోవడానికి ఇల్లు, స్థలాలు అమ్మడంతోపాటు బ్యాంకు ద్వారా రూ.30 లక్షలు రుణం తీసుకుని ఖర్చు చేశానని కన్నీరు మున్నీరయ్యారు.

హద్దులేసి రక్షణ కల్పించాలని విన్నవించారు. ప్రభుత్వం చేపట్టిన భూ సర్వేలో గ్రామానికి సంబంధించిన 58 సర్వే నంబర్లు 2.30 ఎకరాల భూమికి ఏడు సబ్ డివిజన్ జరిగాయని, దీని వల్ల ఆ భూములకు సంబంధించిన రైతుల మధ్య వివాదం తెలెత్తిందని తెలిపారు.

అప్పులు తీసుకుని విఆర్ఒ పరారీ

వీఆర్వో వాసుదేవారెడ్డికి అప్పులిచ్చి తాము మోసపోయామని, అతనిపై చర్యలు తీసుకుని తమకు డబ్బు ఇప్పించాలని 15 గ్రామాలకు చెందిన 50 మంది వరకు బాధితులు ఫిర్యాదు చేశారు. విరాటం గ్రామానికి చెందిన గోపు వాసుదేవా రెడ్డి ఈపూరు మండలం ఊడిజర్ల, అగ్నిగుండాల, అన్నవరం, ఇనిమెళ్ల తదితర ప్రాంతాల్లో వీఆర్వోగా పని చేశాడని, ఆ సందర్భంలో అక్కడి వారిని నమ్మించి అప్పులు తీసుకున్నాడని, రెండు నెలల్లో ఇస్తానని చెప్పిన అతను ఇప్పుడు వాటిని చెల్లించకుండా తప్పించుకు తిరుగుతున్నాడని చెప్పారు. ఒకరికి తెలియకుండా మరొకరి దగ్గర సుమారు రూ.2 కోట్లకుపైగా అప్పుడ చేశాడని, ఇప్పుడు దీర్ఘకాలిక సెలవు పెట్టి కనిపించకుండా పోయాడని, పైగా అతనికున్న పదెకరాల స్థలాన్ని రూ.కోటిన్నరకు అమ్ముకున్నా తమకు అప్పు మాత్రం తిరిగివ్వలేదని తెలిపారు. రైతులం, చిన్న, మధ్యతరగతికి కుటుంబాలకు చెందిన తమకు ఆ డబ్బు తిరిగి రాకుంటే ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతామని, ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు.

శ్మశాన భూమికి హద్దులు కేటాయించాలి

వినుకొండ మండలం విఠంరాజుపల్లిలో జాతీయ రహదారికి పక్కనే ఉన్న శ్మశాన స్థలాన్ని సర్వే చేసి హద్దులు వేయాలని సిపిఎం నాయకులు కె.హనుమంతరెడ్డి కోరారు. అధికార పార్టీకి చెందిన కొందరు ఇటీవల ఎన్టీఆర్ పార్కు స్థలంలో కూరగాయల మార్కెట్ వేసేందుకు పూనుకున్నారని, ఆ స్థలంలో ఉన్న శ్మశాన భూమికి

బియ్యం అక్రమ రవాణా

నరసరావుపేట నియోజకవర్గంలో నాలుగేళ్లుగా బియ్యం అక్రమంగా రవాణా అవుతున్నాయని, రేషన్ మాఫియాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఫిర్యాదు చేశారు. పెద్దరెడ్డిపాలెం నుండి ములకలూరు మార్గమధ్యంలో సోమవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి చెందాడని, రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనం వేగంగా వెళ్లి ఆటోను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. విద్యార్థి మృతి రేషన్ మాఫియా చేసిన హత్యన్నారు. ఇలాంటివే అనేక ఘటనలు జరుగుతున్నాయని, వీటిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని అన్నారు.

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా..

తన మనవరాలికి రెండేళ్లు వచ్చిన 'అమ్మఒడి' పథకం ఈ ఏడాది రాలేదని జొన్నలగడ్డ గ్రామానికి చెందిన హనుమంతరావు ఫిర్యాదు చేశారు. కారణాలేమీ లేకుండానే లబ్ధిదార్ల జాబితా నుండి తన మనవరాలిని తొలగించారని, ఇప్పటికే 'స్పందన'లో 3 సార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కావడం లేదని చెప్పారు. మీరు వెల్ఫేర్ అసిస్టెంట్‌ను ఆదేశిస్తుంటే ఆయన మళ్లీ స్పందనకు వెళ్లండి.. అని చెబుతున్నారని ఇప్పటికి ఐదుసార్లు కలెక్టరేట్‌కు, సచివాలయానికి తిరిగాని వాపోయారు.

చలో ఢిల్లీకి ప్రజలంతా కదలాలి

ప్రజాశక్తి - యడ్లపాడు

ఢిల్లీలో చారిత్రాత్మక రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం, కార్మికుల హక్కుల రక్షణ కోసం ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రమైన యడ్లపాడులోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలో సోమవారం సదస్సు నిర్వహించారు. సదస్సుకు రైతు సంఘం మండల అధ్యక్షులు జి.హరిబాబు అధ్యక్షత వహించగా రాధాకృష్ణ మాట్లాడుతూ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ విధానాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయం మొత్తం కార్పొరేట్ల పరమయ్యే ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. ఇప్పటికే రైతుల పొలాల నుండి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.ఆంజనేయులు నాయక్

తరిమేయడానికి పంటలకు మద్దతు ధరలు లేకుండా చేస్తున్నారని, వ్యవసాయానికి ఇస్తున్న సబ్సిడీలను ఎత్తేస్తున్నారని వివరించారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రం రద్దు చేస్తోందని, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని చెప్పారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతల లేక స్కీమ్ వర్కర్లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కనీస వేతనం రూ.26 వేలుతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఉద్యమించాలన్నారు. వ్యవసాయ కూలీల కడుపు కొట్టేలా ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించిందని, ఆహార భద్రత సబ్సిడీలు తగ్గించిందని గుర్తు చేశారు. అన్ని రంగాల ప్రజల్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చలో ఢిల్లీ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు టి.కోటేశ్వరరావు, కె.రామారావు, కె.రోశయ్య పాల్గొన్నారు.

ఈపూరు తహసీల్దార్‌గా వెంకటేశ్వర్లు నాయక్

ప్రజాశక్తి-ఈపూరు

దాచేపలి డిప్యూటీ తహశీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్‌కు ఈపూరు మండల తహశీల్ధార్‌గా పూర్తి అదనపు బాధ్యతలు కేటాయించారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న తహశీల్ధార్ సిహెచ్ విజయ్ జ్యోతి కుమారిని జిల్లా కార్యాలయంలో హాజరు కావాలని కలెక్టర్ ఉత్తర్వులిచ్చారు. ఈపూరుకు ఏడాదిన్నరో నలుగురు తహశీల్ధార్లు మారడం గమనార్హం.

సమస్యలను పరిష్కరించని అధికారిపై చర్యలు

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి - స్పందనకు 137 అర్జీలు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించకుండా, బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళితే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు. సోమ వారం కలక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.వెంకటశివరామిరెడ్డి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ స్పందనలో మొత్తం 137 అర్జీలు అందాయి. కార్యక్రమంలో డ్వామా పీడీ యుగంధర్ కుమార్, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, డీపీవో కేశవరెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ నిర్మల, డిఇఒ శైలజ పాల్గొన్నారు.

పట్టాలిచ్చినా స్థలాలను చూపడం లేదు..

చేబ్రోలు మండలం, శెలపాడులో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూములకు సంబంధించి రెవెన్యూ అధికారులు స్థలాలు మార్కింగ్ చేసి, అందించాలని కోరుతూ స్పందనలో లబ్దిదారులు అర్జీ అందచేశారు. 2019లో ప్రైవేటు వ్యక్తి వద్ద భూమి కొనుగోలు చేసి, 72 మందికి పట్టాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం సదరు భూ యజమానికి పరిహారం కూడా చెల్లించిందన్నారు. కానీ అప్పటి నుండి రెవెన్యూ అధికారులు సదరు భూమిలో లబ్దిదారులకు కేటాయించిన స్థలాలకు సంబంధించిన హద్దులు చూపించట్లేదన్నారు. దీనిపై ఎన్నోసార్లు అధికారుల్ని కోరినా స్పందన లేదన్నారు. ఇళ్లు లేక అద్దెలకు ఉంటూ ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. కావున ఉన్నతాధికారులు స్పందించి, తమకు స్థలాలు చూపించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో కె.సత్యవాణి, ఎన్.అతిథికుమారి, చీరాల సుబ్బాయమ్మ, గోకా వెంకటేశ్వరమ్మ తదితరులున్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతన బకాయిలు ఇవ్వాలి..

గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 143 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది 11 నెలల వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ ఉద్యోగులు స్పందనలో అర్జీ అందజేశారు. దాదాపు సంవత్సరంపాటు జీతాలు ఇవ్వకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. ఉద్యోగులు కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని, జీతాలు అడిగితే ఉద్యోగం నుండి తొలగిస్తామని భయపెడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి బకాయిలు ఇప్పించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో కోట అనిల్ తదితరులున్నారు.

ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల భర్తీలో అన్యాయం

ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల భర్తీలో తనకు అన్యాయం జరిగిందని, మెరిట్ జాబితాలో తన పేరున్నా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పోస్టుల భర్తీ చేపట్టారని పర్చూరు మండలం, నూతల పాడుకు చెందిన అభ్యర్థిని కె.ఎస్తేరు రాణి స్పందనలో అర్జీ అందచేశారు. ఎంఎల్‌హెచ్‌పి పోస్టు కోసం రాసిన పరీక్షల్లో తనకు 213వ ర్యాంకు వచ్చిందన్నారు. మెరిట్ జాబితాలో కూడా తన పేరు ఉందన్నారు. ఆ తర్వాత కౌన్సెలింగ్ నిర్వహించిన అధికారులు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. తర్వాత తెలుసుకొని, గుంటూరులోని మున్సిపల్ ఆర్డీ కార్యాలయంలో సంప్రదించగా, పోస్టుల భర్తీ ప్రక్రియ ముగిసిందని, నేను రాకపోవటంతో వేరే వారికి కేటాయించినట్లు చెబుతున్నారన్నారు. తనకు సమాచారం ఇవ్వలేదని చెప్పినా పట్టించుకోవట్లేదన్నారు.కావున తనకు న్యాయం చేయాలని కోరారు.

జిఎంసి స్పందనకు 42 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈ స్పందనలో 42 ఫిర్యాదులు అందాయి. వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 19, ఇంజినీరింగ్ విభాగం 6, ప్రజారోగ్య విభాగం 7, రెవెన్యూ విభాగం 5, ఉపా సెల్ విభాగం 3, అకౌంట్స్ విభాగం 2 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ. భాస్కర్, సిటీ ప్లానర్‌మూర్తి, డిప్యూటీసిటి ప్లానర్ కోటయ్య, సిఎంఒహెచ్. డాక్టర్ విజయలక్ష్మి, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ, ఉపాసెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఏసిపిలు, ఆర్ఓలు, ఈఈ లు, ఎస్ఎస్‌లు పాల్గొన్నారు.

తెనాలి సబ్ కలెక్టర్ స్పందనలో ఏడు అర్జీలు

పెండింగ్ వేతనాలు చెల్లించాలని మధ్యాహ్నభోజన పథకం కార్మికులు వినతి

కుమారుడి మృతికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలని వినతి

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రత్నరాజు తదితరులు

ప్రజాశక్తి-తెనాలి

ప్రజాసమస్యలను త్వరితతగిని పరిష్క రించేందుకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వ హించిన స్పంద నలో మొత్తం ఏడు అర్జీలు దాఖలయ్యాయి. అక్రమణలకు సంబందించి, సర్వే, పోలీస్ శాఖ, అక్షయపాత్ర, రేషన్ కార్డు, ప్రాపర్టీ ట్యాక్స్‌కు సంబందించి ఒక్కో అర్జీ చొప్పున స్వీకరించినట్లు సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు. ముఖ్యంగా మద్యాహ్న భోజన పథకం కార్మికులు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. 2022 డిసింబర్ నుంచి జనవరి 2023 వరకూ రావాల్సిన వేతన బకాయిలు చెల్లించాలని, విద్యార్థుల భోజనంలో అందించే గుడ్డు ఉడకబెట్టినందుకు 2022 ఏప్రిల్ నుంచి చెల్లించాల్సిన సొమ్మును కార్మికులకు చెల్లించాలని, ప్రతి నెలా ఐదోతేదీలోగా వేతనాలు చెల్లించాలని, కార్మికులకు ఏడాదికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని, వేతనాలు పెంచాలని, ప్రమాద భీమా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిం చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్‌వలి, మద్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు ఎస్.సుబ్బాయమ్మ, పి.మార్తమ్మ, ఎ.పార్వతి, ఎం.రాజ్యలక్ష్మి, వై.సువార్త, డి.కమలాబాయి, రాణిబాయి పాల్గొన్నారు.

నా కుమారుడిది హత్యే..నిందితులను అరెస్ట్ చేయండి

తన కుమారుడిది హత్యేనని, నిందితులైన వారిని అరెష్ట్ చేయాలని కోరుతూ దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామస్తులు గళ్లె రత్నరాజు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం తనకుమార్డు గళ్లె ప్రదీప్ కుమార్ రేవేంద్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి చదువుతున్నాడని, గత నెల ఎనిమిదిన అదృశ్యమయ్యాడని, తొమ్మిదిన విషయం దుగ్గిరాల పోలీసులకు పిర్యాదు చేశామన్నారు. కుమారుడిని వెతికే క్రమంలో తెనాలి రైల్వేస్టేషన్‌కు కూడా వెళ్ళామని, జిఆర్పి పోలీసులు చిలువూరు రైల్వే ట్రాక్‌పై లభ్యమైన బాలుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించామని చెప్పారన్నారు. దానిని పరిశీలించగా అది తమ కుమార్డు ప్రదీప్‌దిగా గుర్తించామన్నారు. అయితే ప్రమాదవశాత్తూ చనిపోయి ఉంటాడని భావించి, పోస్ట్‌మార్టం అనంతరం భూస్థాపన చేశామన్నారు. కాని ప్రమాదశాత్తూ మృతి చెందటం కాదని తమ కుమారుడిని వడ్లపూడికి గ్రామానికి చెందిన పదోతరగతి, తొమ్మిదో తరగతి, ఎనిమిదో తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్జులు బైక్‌పై తీసుకువెళ్ళి హతమార్చి, ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇదే విషయాన్ని జిఆర్పీ పోలీసులకు తెలుపగా కేసు నమోదు చేయకపోగా, బెదిరించే దోరణితో మాట్లాడు తున్నారని వాపో యాడు. తక్షణమే తమ కుమారుడిని హతమార్చిన నిందితులపై కేసు నమోదు చేయాలని కోరుతూ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనలో మధ్యాహ్నభోజన పథకం కార్మికులు

కెఎస్ లక్ష్మణరావు తో పెదనందిపాడు అశోక పాఠశాల విద్యార్థులు

అశోకా పాఠశాల విద్యార్థులకు
బాలోత్సవంలో అవార్డుల పంట

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

గుంటూరులో జిల్లా స్థాయిలో నిర్వహించిన బాలోత్సవంలో పెదనందిపాడు అశోక పాఠశాల విద్యార్థులు పలు పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ పోపూరి లక్ష్మీనారాయణ, డైరెక్టర్ నాగేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విజేతలైన విద్యార్థులను పాఠశాల పాలకవర్గ చైర్మన్ దాసరి శేషగిరిరావు, ప్రిన్సిపాల్ కిరణ్ జోషి విద్యార్థులను అభినంది ంచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతు శాస్త్రీయ నత్య ప్రదర్శనలో సముద్రాల పూజా గాయత్రి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి, వ్యాసరచనలో యు దీప్తి మాధురి ప్రథమ బహుమతి సాధించారని తెలిపారు.స్థానిక లయన్స్ మాంటి స్సోరి పాఠశాలలో హ్యాండ్ రైటింగ్‌లో సీనియర్ జూనియర్ విభాగాలలో కె ప్రణవి. కె శ్రీజ. ప్రథమ బహుమతులు సాధించారని, వ్యర్థ వస్తువులతో తయారు చేసే పరికరాలలో ప్రథమ బహుమతిని కె అర్జున్ బాబు, వెస్ట్రన్ డ్యాన్స్ కె శరణ్య టీము బహు మంతులను అందుకున్నారని తెలిపారు.

బకాయిలు చెల్లించాలి : ఎంపి గల్లా

ప్రజాశక్తి-గుంటూరు : స్వదార్ గృహ పథకం కింద నిర్వహిస్తున్న కొత్తపేట మహిళా మండలికి బకాయిలు చెల్లించి, ఆదుకోవాలని గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సమయంలో బకాయిల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. 2007 నుండి ఈ మహిళా మండలి పని చేస్తుందని, రూ.1,19,40,000లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాల్సి ఉందన్నారు. పెద్ద ఎత్తున బకాయిలు ఉండటంతో సంస్థ నిర్వహణ కష్టంగా మారిందని, తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుదని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలన్నారు.

ఘనంగా విష్ణు జూనియర్ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని విష్ణు జూనియర్ కళాశాల ఐదవ వార్షికోత్సవ వేడుకలు సోమవారం సాయంత్రం కళాశాల ప్రిన్సిపల్ టి మనోజ్‌కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర కష్ణ బలిజ సంఘం కార్పొరేషన్ చైర్మన్ కే భవాని మాట్లాడుతూ కళాశాల స్థాపించిన ఐదు సంవత్సరాలలోనే రాష్ట్రస్థాయి ర్యాంకులు, ఐఐటీలో 40 శాతం మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు నేడు ఉన్న పోటీ ప్రపంచంలో విద్యను ఇష్టంగా చదివితేనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఏపీజే ఎంఎ రాష్ట్ర అధ్యక్షులు వివి ప్రసాద్ మాట్లాడుతూ మంగళగిరి పరిసర ప్రాంతాల్లో నిర్మల జూనియర్ కళాశాల పేద విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. వేదా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ పి వెంకటేశ్వరరావు, విజెపి అండ్ డి ఎల్ బి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ పట్టణ కార్యదర్శి వి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ వివి జవహర్లాల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.

నేడు 'నవోదయం'

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా నరసారావు పేట మున్సిపల్ అతిథి భవనంలో మంగళవారం 'నవోదయం' డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నవోదయం నిర్వహణ కన్వీనర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఓబుల్ నాయుడు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 'నవోదయం' జరుగుతుందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, వ్యాపారాలు చేసుకోవాలని అనుకుంటున్న వారు ఉపయోగిం చు కోవా లని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు హాజరవుతారని తెలిపారు.

'ఎన్ఆర్ఐ సేవలు అభినందనీయం'

ప్రజాశక్తి-మాచర్ల

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సహాయం కోసం వచ్చిన పేదలందరికి అన్నదానం చేయటం అభినందనీయమని ప్రభుత్వ వైద్యశాల సీనియర్ డాక్టరు జ్యోతి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం డాక్టరు జ్యోతి మాట్లాడుతూ ఆమెరికాలో స్థిరపడ్డ కృష్ణప్రసాద్ పుట్టి, పెరిగిన ప్రాంతాన్ని మర్చిపోకుండా తమ కుటుంబంలో జరిగే శుభకార్యాల సందర్భంగా, వారి మనమడు పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం చేయడం సంతోషించదగిన విషయమన్నారు. ప్రభుత్వ వైద్యశాలతో పాటు సూర్య కిరణ్ దివ్యాంగుల పాఠశాలలోని విద్యార్థులకు, వివేకానంద ఆనాథాశ్రమంలోని విద్యార్థులకు, పట్టణంలోని ప్రధాన కూడళ్ళలోని యాచకులకు కూడా అన్నదానం చేశారు.

రహదారికి మరమ్మతులు పూర్తి

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని పాల్వాయి జంక్షన్ నుంచి సత్రశాలకు వెళ్లే రహదారికి మరమ్మతులు చేయడం పూర్తయిందని ఆర్అండ్‌బి ఏఈఈ యూసఫ్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా సత్రశాలకు వెళ్లే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. ఇటీవలే జెట్టి పాలెం నుంచి రెంటచింతల వరకు నూతనంగా రూ.97 లక్షలతో తారురోడ్డుకు ఒక లేయర్ వేసినట్లు చెప్పారు.

మా పార్టీకి సంబంధం లేదు

వాలంటీర్ విషయంలో వైసిపి నాయకుల ప్రకటన

ప్రజాశక్తి - నరసరావుపేట

మండలంలోని ఇక్కుర్రు గ్రామ ఎస్టీ కాలనీలో శనివారం రాత్రి ఇంటి కూల్చివేతపై వైసిపి నాయకులు సోమవారం స్పందించారు. కూల్చివేతకు వైసిపి నాయకులకు ఎటువంటి సంబంధం లేదని చేప్పారు. పార్టీ సానుభూతి పరుడు కన్నెబోయిన ఏడుకొండలు ఇంటిని ఆక్రమించిన వాసు ఇళ్ళు ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్న నేపథ్యంలో ఏడుకొండలు అతని కుటుంబ సభ్యులు కలిసి ఇళ్లు కూల్చి వేశారని గ్రామ వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28 ఏళ్ళ క్రితం వలస వచ్చిన వాసు కుటుంబానికి గ్రామానికి చెందిన వారు సహాయం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాసుకి వాలంటీర్ ఉద్యోగం ఇప్పించామన్నారు. వాలంటీర్ గా పని చేస్తోన్న క్రమంలో అధికార దుర్వినియోగానికి పాల్పడి నకిలీ పత్రాలు సష్టించి ఇంటి యజమాని ఏడుకొండలపై ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాడని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఏడుకొండలు కుటుంబ సభ్యుల సహాయంతో వాసు కుటుంబాన్ని ఖాళీ చేయించారని ఇంటిలో వాసు తల్లిని బయటకు లాగి సామాన్లు బయట వేసి ఇళ్ళు కూల్చివేశారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు విచారణ జరిపి ఏడుకొండలకు ఇంటిపై హక్కులు ఉన్నట్లు ధ్రువీకరించారని తెలిపారు. అర్ధరాత్రి సమయంలో ఇళ్ల కూల్చివేత విషయం తమకు ఆలస్యంగా తెలిసి ఘటనా స్థలానికి వెళ్ళేటప్పటికి ఇల్లు కూల్చివేశారని పేర్కొన్నారు.

టిబి ప్రాణాంతక వ్యాధి కాదు

క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న చిత్రం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

టిబి ప్రాణాంతక వ్యాధి కాదని, వ్యాధి గ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడుకుంటూ పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా వుంటారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి సూచించారు. సత్తెనపల్లి మండల ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిక్షయ మిత్ర ప్రోత్సాహంతో అబ్బూరు, గుజ్జర్ల పూడి, భీమవరం, కట్టమూరు, గుడిపూడి, గోరంట్ల గ్రామాలకు చెందిన 11 మంది క్షయ రోగులకు పౌష్టి కాహారాన్ని సోమవారం అంద జేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మార్కెట్ యార్డు కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురు షోత్తం,ఎంపిడిఒ సత్యనారా యణ,మండల తహశీల్దార్ నగేష్ బాబు,ఫణిదం సర్పంచ వి.బుల్లి బాబు,ఎంపిటిసి సభ్యులు పి.రాపే ాలా ఫణిదం పి.హెచ్.సి. వైద్యాధి.కారి డాక్టర్ ఉడతా శక్కి కవిత తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి

ప్రజాశక్తి-ఈపూరు

పౌష్టికాహారాన్ని క్షయ వ్యాధిగ్రస్తులు తీసుకోవడం ద్వారా వ్యాధినిరోధక శక్తి కలిగి ఉంటారని క్షయ వ్యాధి వైద్యాధికారి మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందజేసిన పౌష్టికాహార బ్యాగ్‌లను సర్పంచ్ పి.చెంచయ్య, వైద్యాధికారులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు కమలాకర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ నిమిత్తం ఒక రోగికి మందుల రూపంలో రూ. 25 లక్ష లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. వైద్యంతోపాటు బలమైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నుండి విముక్తి పొందవచ్చన్నారు. నిర్లక్ష్యం చేయ కుండా ప్రభుత్వం అందజేసే మందులను క్రమం తప్పకుండా వాడాలని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు రాంబాబు, సూపర్ వైజర్ కమల, టెక్నీషియన్ నిరీక్షణ్ సిబ్బంది పాల్గొన్నారు.

15 మందికి పోషకాహార కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - రెంటచింతల

టీబి ప్రాణాంతక వ్యాధి ఏమి కాదని ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ మందులు వాడితే తగ్గిపోతుంది అని పంచాయతీ సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య అన్నారు సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబి ముక్తాభారత్ కార్యక్రమంలో భాగంగా 15 మందికి పోషకాహార కిట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కష్ణారెడ్డి హెల్త్ సూపర్వైజర్ నాగరాజు ఎంపిపి దాసరి చౌడేశ్వరి ఎంఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎడ్ల బండలాగుడు పోటీలు

చేబ్రోలు మండలం తోటపాలెంకు మొదటి బహుమతి

ప్రజాశక్తి - రెంటచింతల

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సత్రశాల వద్ద భక్త మల్లారెడ్డి అన్నదాన సత్రంలో రెండవ రోజు సోమవారం ఎడ్ల బండలాగు పోటీలు నాలుగు పండ్ల విభాగంలో జరిగాయి. మొత్తం తొమ్మిది జతల ఎడ్లు పాల్గొనగా చేబ్రోలు మండలం తోటపాలెం గ్రామానికి చెందిన రామనేని రత్తయ్య, వీర బ్రహ్మనాయుడు కంబైన్డ్ జత 4200 అడుగుల దూరం లాగి మొదటి బహుమతిని గెలుచుకున్నాయి. దొండపాడుకు చెందిన ఎర్రం రాజశేఖర్,యశ్వంత్ ఎడ్ల జత 4015.10 అడుగుల దూరం లాగి రెండో బహుమతి గెలుచుకుంది. బొల్లాపల్లి మండలం గాజుపాలెంకు చెందిన ఒంగోలు యశ్వంత్ నాయుడు,సతీష్ నాయుడు ఎడ్లజత 3300 అడుగుల దూరం లాగి మూడో బహుమతి,ప్రకాశం జిల్లా గంగన్న పాలానికి చెందిన ఉమారెడ్డి శ్రీవల్లి ఎడ్ల జత 31 88 అడుగుల దూరం లాగి నాలుగో స్థానంలో ఉండగా, సత్తెనపల్లి మండలం ఎన్నా దేవి గ్రామానికి చెందిన పాలడుగు నాగేశ్వరరావు మారబోయిన సాయి మణికంఠ యాదవ్ చెందిన ఎడ్ల జత 31 81 అడుగుల దూరం లాగే ఐదో స్థానంలో , ముప్పాల మండలం చాగంటి వారి పాలెంకు చెందిన శ్రీరామ్ యాదవ్ శ్రీకాంత్ యాదవ్ చెందిన ఎడ్ల జత 3049.2 అడుగుల దూరం లాగి ఆరో స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నాయి.

విద్యుత్ శాఖ విస్తృత తనిఖీలు

రూ.2,26,350 లక్షల జరిమానా

ప్రజాశక్తి-ఈపూరు

వివరాలు వెల్లడిస్తున్న విద్యుత్ అధికారులు

మండలంలోని గృహ, వాణిజ్య,వ్యాపార, వ్యవసాయ, సాధారణ విద్యుత్ వినియోగదారుల సర్వీస్ లను సోమవారం విద్యుత్ శాఖ అధికారులు 37 బృందాలుగా ఏర్పడి విస్తృత తనిఖీలు చేపట్టినట్లు మండల విద్యుత్ శాఖ అధికారి షేక్ రఫీ సోమవారం తెలిపారు. 2,749 విద్యుత్ సర్వీసులు తనిఖీ చేసి విద్యుత్ చౌర్యం, మీటర్ లేకుండా విద్యుత్ వినియోగం, అధికలోడు, గృహ అవసరాలపేరుతో వ్యాపారాలకు విద్యుత్ వినియోగించడం వంటి 98 కేసులు నమోదు చేసి రూ.2,26,350 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎడిలు రవికుమార్, రవికుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ పెదబాబు,ఎఇ సురేంద్ర, నరసరావుపేట రూరల్ ఎడిఈ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

శానిటేషన్, చెత్త సేకరణపై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి - నరసరావుపేట

మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా చెత్త పాయింట్లు, డంపును క్లియర్ చేసే విధంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. బైపాస్ రోడ్డు లోని వల్లభ ఫీడ్స్ వద్ద అనధికార డంపు యార్డును తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసి సంబంధిత వ్యక్తులను గుర్తించి నోటీసులిచ్చి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు తమ ఇంటి వద్ద చెత్తను మునిసిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని, అనధికార చెత్త పాయింట్లు తయారు చేయ వద్దని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు.

వైసిపి పాలనపై మాజీ ఎమ్మెల్యే వైవి విమర్శలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పెదమక్కెనలో 'ఇదేం కర్మ'లో ప్రచారం నిర్వహిస్తున్న వైవి ఆంజనేయులు

వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు విమర్శించారు. సత్తెనపల్లి మండలం పెద మక్కెనలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం వైఫల్యాలను మహిళలకు వివ రించారు. వై వి ఆంజనేయులు మాట్లా డుతూ అంకొర డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో వేసి సామాన్య,మధ్య తరగతి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, ఏడా పెడా వాయి స్తున్న పన్నులు భారం, రెట్టింపైన గ్యాస్ ధరలు , కరెంట్ చార్జీలు, ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిటుబాటు ధరలు లేకపోవటంతో పల్లె ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వందనా దేవి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల సాంబయ్య , పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, బత్తుల నాగేశ్వరరావు పల్లపాటి పెద్దిరాజు, సర్పంచ్ మందడపు అన్నపూర్ణ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు చెల్లించండి

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండలో కార్యాలయ సూపరిండెం ట్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మండలంలోని స్వచ్ఛభారత్, జగనన్న క్లబ్ మిత్ర కార్మికులకు వెంటనే ప్రభుత్వం జీతాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి మండల నాయకులు సాగర్ బాబు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం జిల్లా నుంచి వారి జీతాలు ఇవ్వాలని ఆదేశించిన గ్రామ సర్పంచులు అమలు చేయడం లేద న్నారు. జీతాలు అడిగితే పని మానుకోమని సర్పంచ్‌లు బెదిరిస్తున్నారని అన్నారు. ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న వారి వేతనాలను వెంటనే చెల్లించాలని,జీవో నంబర్ 660 ప్రకారం వారికి రూ.10,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయ సూపరిండెం ట్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పారిశుధ్య కార్మికులు ఎం.మహేష్ రెడ్డి బి. అబ్రహం, గాలయ్య, వెంకటేష్, నాయకులు కె.అఖిల్, వెంకట్, రామంజి, ఎఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పి.శశికుమార్,కార్తీక్ సాయి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నూజెండ్ల

నూజెండ్ల మండలంలోని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛభారత్ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారికి వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని నూజెండ్ల మండల సిపిఐ కార్యదర్శి ఎ. పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని ఎండిఒ కార్యాలయ ఇన్‌ఛార్జికి కార్మికుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.

శ్మశానవాటికను సందర్శించిన మేయర్

శ్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

స్మశాన వాటికల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఇందులో స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేస్తామని నగర మేయర్ కావటిశివనాగ మనోహర్ నాయుడు తెలిపారు. సోమ వారం శ్రీనివాసరావుతోటలోని హిందూ స్మశాన వాటికను కైలాస భూమి మొదటి పేస్ క్రింద రూ.2.70 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టటానికి శంకుస్థాపన చేశారు.మేయర్ మాట్లాడుతూ జిఎంసి పరిధిలోని స్మశాన వాటికల అభివద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. శ్రీనివాసరావుతోట స్మశాన వాటికను సుమారు 8 డివిజన్లలోని లక్ష మంది ప్రజలు వినియోగిస్తున్నార న్నారు. ఈ స్మశాన వాటిలో గ్రీనరీ, కర్మలు నిర్వహించే వారు అక్కడే ఉండటానికి గదులు, భోజనశాల, వంటశాల, కేశకండనం, సాన్నపు గదులు, అస్థికలు భద్రపరుచు గదులు, స్మశాన వాటిక బయట రోడ్డు విస్తరణ వంటి పనులు చేపడుతున్నామన్నారు. పుడుపూ, దహనం (కట్టెల) ఎలక్ట్రికల్ దహన యత్రం (క్రిమిటోరియం) ఏర్పాటు చేస్తామన్నారు.కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ,ే గదెల నాగరంగమణి రమేష్, సాదు ఉమామహేశ్వరి రాజేష్, కాండ్రుకుంట గురవయ్య పాల్గొన్నారు.

మహిళలు సాధికారిక దిశగా అడుగులు వేయాలి

ఆచార్య నాగార్జున వర్శిటీ విసి రాజశేఖర్ పట్టేటి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మహిళలు సాధికారిక దిశగా అడుగులు వేయాలని వర్సిటీ విసి పి రాజశేఖర్ పేర్కొన్నారు. మహిళా విద్య అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో యు జి సి సౌజన్యంతో జాతీయ స్థాయి సదస్సు సోమవారం ప్రారంభమైంది. మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.వి. శాంతిశ్రీ అధ్యక్షత వహించారు. సదస్సులో విసి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు ఆర్థిక సామాజిక స్వావలంబన కృషిలో సైతం పురుషులతో సమాన భాగస్వాములుగా ఉంటున్నారని తెలిపారు. మరింతగా అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వర ప్రసాద మూర్తి , రిజిస్ట్రార్ ఆచార్య బి కరుణ పాల్గొన్నారు.

పురపాలక సంఘం వద్ద మున్సిపల్ ఉద్యోగుల ఆందోళన

-బిల్ కలెక్టర్ పై దాడిని ఖండించిన ఉద్యోగులు

నిరసనలో మున్సిపల్ ఉద్యోగులు

ప్రజాశక్తి తెనాలి : మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న బిల్లు కలెక్టర్ రషీద్ పై 33వ వార్డుకు చెందిన అధికార పార్టీ కౌన్సిలర్ మొగల్ రహమత్ భేగ్ తన అనుచరులతో కలిసి దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం కార్యాలయం ఎదుట మున్సిపల్ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా తమ విధులను నిర్వహిస్తున్న వారిపై నాయకులు దాడి చెయ్యటం దారుణమన్నారు. దాడిలో రషీద్ కంటికి గాయమైందన్నారు. గతంలో ఎన్నడూ ఉద్యోగుల పై దాడులు జరిగిన దాఖలాలు లేవన్నారు. రషీద్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉద్యోగి విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, ప్రజలకు జవాబుదారిగా వ్యవహరించకపోయినా అతనిపై ఆ శాఖలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలి కానీ, భౌతిక దాడులకు పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు. మరొకసారి ఇలాంటి దాడులు పునరావతమైతే సహించేదిలేదన్నారు. ఉద్యోగస్తులకు తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విషయం స్థానిక ఎమ్మెల్యే, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళినట్లు చెప్పారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఇంకోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని వారు హామీ ఇవ్వటంతో నిరసన విరమిస్తున్నట్లు తెలిపారు.

ఉద్యోగులపై భౌతిక దాడులకు దిగజారిన వైసిపి

ప్రభుత్వ ఉద్యోగులపై వైసీపీ నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతూ వారిని భయాందోళనలకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ బిల్ కలెక్టర్ రషీద్ పై వైసీపీ కౌన్సిలర్, అతని అనుచరులు చేసిన దాడి పై ఆయన స్పందించారు. బాధిత ఉద్యోగి, అతని తరపున ఉద్యోగులు కమిషనర్ను కలిసి ఫిర్యాదు చేస్తే, ఆయన నిస్సహాయంగా మాట్లాడటం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఉద్యోగులను ప్రజాప్రతినిధులకు తాకట్టు పెడుతోందని ఆరోపించారు. ఉద్యోగిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, బరితెగింపుతో వ్యవహరిస్తున్న వైసీపీకి అంతకంత అనుభవించే పరిస్థితి దగ్గరలోనే ఉందన్నారు.

చిరు వ్యాపారికి తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

జీవనోపాధి నిమిత్తం ఆకు కూరలు, కూరగాయలు అమ్ముకునేందుకు తోపుడు బండి కావాలని, ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన కోలంటి ప్రేమ వర్ధన్ రావు తెలుగుదేశం నాయకులకు విన్నవించాడు. స్పందించిన నాయకులు, తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు సహకారంతో సోమవారం కుంచనపల్లి లోని తెలుగుదేశం కార్యాలయంలో చిరు వ్యాపారి ప్రేమ వర్ధన్ రావుకు నాయకులు బండిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ వర్ధన్ రావు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమంలో తెలుగుదేశం కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, గ్రామ ప్రధాన కార్యదర్శి బిరుదు గడ్డ రమేష్, తెలుగు రైతు నాయకులు కోలాంటి మహేశ్వరరావు, శేషం శెట్టి. శ్రీనివాసరావు, కాజా భరత్ కుమార్, కొమ్మోజి కృష్ణ బాబు, కాలే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ నికేతన్‌లో ముగిసిన రిఫ్లెక్షన్స్

చైర్‌పర్సన్‌ను సత్కరిస్తున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్

ప్రజాశక్తి-తెనాలి:

పాఠశాల దశలోనే విద్యర్థులకు క్రమశిక్షణతో పాటు, వారిని విభిన్న ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న నెహ్రూనికేతన్ కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానశీం అన్నారు. స్థానిక బోస్-రోడ్డులోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేందుకు, వారిలో సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రయోగాత్మకంగా నాలుగు రోజులుపాటు రిఫ్లెక్షన్స్ పేరిట నిర్వహించిన కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. ముగింపు సభకు చైర్‌పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులే ఉపాధ్యాయుల పాత్ర పోషిస్తూ ప్రదర్శించిన లఘ నాటికలను ఆమె తిలకించారు. జాతీయ నాయకుల పాత్రలో విద్యార్థులు పోషించిన పాత్రలు ఆకట్టుకున్నాయని ఆమె ప్రశంసించారు. డైరెక్టర్ మురళీకాంత్ దాసరి మాట్లాడుతూ పాఠ్యాంశాల ద్వారా నేర్చుకున్న విషయాలను లఘునాటికల ద్వారా విద్యార్థులు ప్రదర్శించారని, అవి వారికి జీవితకాలం గుర్తుండిపోతాయన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ దాసరి, ఉపాధ్యాయ బృందం చైర్‌పర్సన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాంబశివరావును సత్కరిస్తున్న రాజశ్రీ తదితరులు

బుర్రకథ కళాకారుడిని సత్కరించిన నటి రాజశ్రీ

ప్రజాశక్తి-తెనాలి:ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో బాగంగా స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో సోమవారం ఎన్టీఆర్ నటించిన అగ్గిబరాటా చిత్రాన్ని ప్రదర్శించారు. ఎన్టీఆర్ శతాబ్ది చలనచిత్ర పురస్కార గ్రహీత, నటి రాజశ్రీ థియేటర్‌లోచిత్రాన్ని తిలకించారు. ఎన్టీఇర్‌తో కలిసి నటించిన ఘట్టాలను నెమరువేసుకున్నారు. ఉత్సవాల్లో రోజుకో కళాకారుడిని సత్కరిస్తున్న నేపథ్యంలో రాజశ్రీ చేతుల మీదుగా పట్టణానికి చెందిన ప్రముఖ బుర్రకథ కళాకారుడు బొల్లిముంత సాంబశివరావును రాజశ్రీ, సినీ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్ టిఎస్ఎస్ శ్రీనివాస్ సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, టి.హరిప్రసాద్, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, మాదల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తెనాలి:

రూరల్ గ్రామం కొలకలూరు ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ సోమ వారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనాపరమైన సంస్కరణలో ప్రధానమైనది సచివాలయ వ్యవస్థన్నారు. సచివాలయాలతో ఎంతో మంది నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. అనతికాలంలోనే సచివాలయాలకు భవనాలను కూడా నిర్మించి, గ్రామస్థాయిలో పాలనను ప్రజలకు చేరువ చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి, ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివవాసరావు, మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు కోడూరి స్వప్న, నాయకులు కొలకలూరి నాగేశ్వరరావు, రావూరి జేవియర్ తదితరులున్నారు.

చిర్రావూరు చర్చికి కొమ్మారెడ్డి విరాళం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఏంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామం లూథరన్ చర్చి మూడవ వార్షికోత్సవానికి, తెలుగుదేశం తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ రూ.50వేలు టిడిపి నాయకులు ద్వారా సోమవారం గ్రామ సంఘ పెద్దలకు అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం చిర్రావూరు గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, కొమ్మారెడ్డి బసవేశ్వర రావు, గుండిమెడ గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి నామ తోటి రాంబాబు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ ఈఓ వివరణ

ప్రజాశక్తి - మంగళగిరి : అర్చకుల నుండి ప్రతి నెల రూ.50 వేలు లంచంగా డిమాండ్ చేస్తున్నారు అంటూ సోషల్ మీడియాలో వచ్చిన వీడియోకు సోమవారం ఆలయ ఈవో రామకోటి రెడ్డిని వివరణ ఇచ్చారు. అదంతా అవాస్తమని కొట్టి పారేశారు. ఆ వీడియో తాను ఈవోగా బాధ్యతలు చేపట్టిన సమయంలో రికార్డు చేసిందని అన్నారు. తాను ఎవరి వద్ద మామూళ్ల తీసుకోవడం లేదని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా నిర్లక్ష్యం వహించే కొందరు ఉద్యోగులపై తాను చర్యలు తీసుకుంటున్నాను అనే అక్కసుతో వారు ఇలా దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సదరు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటానని అన్నారు. ఇదే విషయంపై ఆలయ ప్రధాన అర్చకులు పద్మనాభాచార్యులు మాట్లాడుతూ తాము ఎవరికి లంచం ఇవ్వటం లేదని ఆ వీడియో కరోనా వైరస్ విజంభించే సమయంలో రికార్డ్ చేసిందని అవన్నీ అవాస్తవాలని తెలిపారు.

కెఎల్ యు లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడానికి మల్టీనేషన్ కంపెనలు పోటీ పడుతున్నాయని కెఎల్ యు ఉద్యోగాల కల్పన డీన్ డాక్టర్ ఎన్.బివికె.ప్రసాద్ అన్నారు. విశ్వవిద్యాలయం లోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో నమోదు చేసుకున్న విద్యార్థులందరూ ఉద్యోగాలకు ఎంపిక కావడం తమకు గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ ఏడాది మొత్తం 79మంది విద్యార్థులు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో నమోదు చేసుకున్న వారందరూ ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడం వెనుక కెఎల్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నుండి అధ్యాపకుల వరకు అందరూ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. స్కిల్ అభివృద్ధి డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విబాగంలో అత్యధికంగా రూ.12లక్షల వార్షిక జీతం అందుకున్న విద్యార్థులు పదిమంది కి పైనే ఉన్నారని తెలిపారు సుమారు ఇరవై మంది విద్యార్థులకు మూడు కంపెనీలు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయగా, మరో పదిహేను మంది రెండు కంపెనీల చొప్పున ఉద్యోగాలు ఇవ్వడానికి పోటీ పడ్డాయన్నారు. దీనికి కారణం తమ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు విద్యా నైపుణ్యాలు అలవరచుకోవడం వలననే అని అన్నారు. అనంతరం అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులను, ఉద్యోగ కల్పన డీన్ డాక్టర్ ఎన్.బివికె.ప్రసాద్ లను వైస్ ఛాన్సలర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ.విసి.డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, మెకానికల్ విభాగ అధిపతి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ పై కెఎల్ యు విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : కెఎల్ విశ్వవిద్యాలయంలోని న్యాయ కళాశాల విద్యార్థులకు లోక్ అదాలత్ పైన సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుకు తీసుకెళ్లారు. మెగా లోక్ అదాలత్ ప్రొసీడింగ్స్‌ను పరిశీలించడానికి విజయవాడ, గుంటూరు జిల్లా కోర్టులకు వెళ్లినట్లు న్యాయకళాశాల విభాగ అధిపతి విజయసుధ తెలిపారు. ఈ సందర్భంగా అమరావతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి లోక్ అదాలత్ , శాశ్వత లోక్ అదాలత్ ప్రక్రియల మధ్య వ్యత్యాసం వంటి వివిధ ఆచరణాత్మక సందేహాలపై విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. కార్యక్రమం లో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొఫెసర్ విసి.డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, అధ్యాపకులు డాక్టర్ విజయసుధ తదితరులు పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి : ఆలపాటి

ప్రజాశక్తి - తెనాలి : ప్రతిపక్షంలో ఉండంగా సిబిఐ దర్యాప్తు కోరిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దాని ఉనికినే సహించలేకపోతున్నారని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. రూరల్ గ్రామం కొలకలూరు లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్యను ముందు గుండె పోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారన్నారు. మతదేహంపై గాయాలు గొడ్డలి గాట్లు ఉండటంతో అది హత్యగా గుర్తించడంతో, ఆ నెపం అప్పుడు అధికారంలో ఉన్న టిడిపి పై నెట్టే ప్రయత్నం చేశారన్నారు. హత్య జరిగిన రోజు తెల్లవారుజాము మూడు గంటలకు ఎంపీ అవినాష్ రెడ్డి తాడేపల్లికి ఫోన్లు చేయడం, మాట్లాడటం అంతా బహిర్గతం అవుతున్న ఏమాత్రం జగన్లో చలనం లేదన్నారు. వివేక కుమార్తె సునీత పట్టుదలతో సిబిఐని ఆశ్రయించిందని, ఫలితంగానే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయన్నారు. త్వరలోనే ప్రభుత్వ బండారం బయటపడుతుందని చేశారు. వివేకా హత్య కేసులో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలంటూ నినాదాలు చేశారు. సమావేశంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై నేడు విశ్లేషణ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర బడ్జెట్-విశ్లేషణపై మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు స్థానిక బ్రాడీపేట 2/7లోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వి.వి.కె.సురేష్, ఎం.సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో ముఖ్యవక్తలుగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగారావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్, వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు.

చినకాకాని నుండి పొట్టిపాడుకు రహదారి

జాతీయ రహదారికి భూ సేకరణపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ రహదారి చినకాకాని ఈస్టన్ బైపాస్ నుంచి కష్ణా జిల్లా పొట్టిపాడు జాతీయ రహదారి వరకు నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారికి జిల్లా పరిధిలో అవసరమైన భూముల సేకరణ ప్రక్రియ, ఇతర అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ జాతీయ రహదారిపై అధికారులతో సమావేశం నిర్వహించారు. చినకాకాని నుంచి మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల, కొల్లిపర మండలాలు , కష్ణానది మీదుగా కష్ణా జిల్లా పొట్టిపాడు వరకు నూతనంగా ఏర్పాటు చేయనున్న జాతీయ రహదారి ప్రతిపాదిత ఎలైన్‌మెంట్‌ను కలెక్టర్‌కు డీపీఆర్ సిద్ధం చేస్తున్న ఏజెన్సీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేస్తున్న జాతీయ రహదారికి జిల్లాలో 19.750 కీమీ పొడవు, ఆరులైన్ల వెడల్పునకు భూ సేకరణ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతిపాదిత ఎలైన్మెంట్‌ను ఇరిగేషన్, విద్యుత్, ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో డిఆర్‌ఒ కె.చంద్రశేఖరరావు, జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరక్టర్ నారాయణ, ఆర్‌అండ్‌బీ ఎస్.ఈ లలితా, ఇరిగేషన్ ఎస్.ఈ ఉమామహేశ్వరరావు, కష్ణానది రిజర్వ్ కన్జర్వేషన్ ఈఈ కష్ణారావు, సీఆర్డీఏ విద్యుత్ సర్కిల్ ఎస్.ఈ విజయకుమార్, తెనాలి విద్యుత్ డివిజన్ అపరేషన్ ఈ.ఈ చిరంజీవి, ఎంటీఎంసీ కమిషనర్ శారదా, మంగళగిరి తహశీల్దారు రాంప్రసాదు, దుగ్గిరాల తహశీల్దారు మల్లేశ్వరి, కొల్లిపర తహశీల్దారు నాంచారయ్య, డీపీఆర్ ఏజెన్సీ ప్రతినిధులు కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా మెడ్ స్పా ఆస్పత్రి వార్షికోత్సవం

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి : శరీరంలోని రూపాలను సరి చేసేందుకు ప్లాస్టిక్ సర్జరీ విభాగం ఎంతగానో ఉపయోగపడుతుందని అదనపు డిజిపి (శాంతి భద్రతలు) డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. గుంటూరు అరండల్ పేటలో ఆమెజ్ మెడ్ స్పా ఆసుపత్రిలో సోమవారం జరిగిన ఎనిమిదో వార్షిక వేడుకల్లో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ సుమిత శంకర్, డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి, డాక్టర్ దీప్తి రెడ్డి, డాక్టర్ కవిత, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, డాక్టర్ విష్ణుప్రియ, డాక్టర్ నిశాంత్, డాక్టర్ సుస్మిత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జొన్నా శివశంకర్

ఏప్రిల్ 5న చలోఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయలని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివ శంకర్ పేర్కొన్నారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం నిడమర్రు లోని చార్వాక ఆశ్రమంలో సిఐటియు రాజధాని కార్యదర్శి ఎం భాగ్యరాజ్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక , కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసన గా ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే ఆందోళనలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో 60,000 కోట్లు కేటాయించిందని గత బడ్జెట్ కంటే రూ. 30 వేల కోట్లు తగ్గించిందని విమర్శించారు. కరోనా నేపథ్యంలో వలసలు పెరిగాయని, వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు వల్ల పని దినాలు తగ్గి పనులు లేక వ్యవసాయ కూలీలు, పేదలు నా అవస్థలు పడుతున్నారని వీరందరికీ ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చేందుకే కేంద్రంలో ని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. ఎఫ్‌సిఐ గోడౌన్స్ లో ధాన్యం వేల టన్నులు ఉంటే వాటిని పేద ప్రజలకు పంచాల్సింది పోయి ప్రజా పంపిణీ నిధులు తగ్గించారని తెలిపారు . ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ప్రత్యేక హోదా అమలు, కడప స్టీల్ ఫ్యాక్టరీ కి, పోలవరం నిధులు కేటాయించలేదని ఆంధ్రప్రదేశ్ ను దగా చేసిందని విమర్శించారు. వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలని రైతాంగం సంవత్సరం పాటు ఢిల్లీలో పోరాటం చేసిందని ఈ పోరాటాలకు తలవొగ్గిన ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తామని చెప్పి ఆచరణలో వాటిని దొడ్డిదోవన అమలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి ,రాజధాని రైతు సంఘం డివిజన్ కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, వత్తిదారుల సంఘం జిల్లా నాయకులు వి వెంకటేశ్వరరావు,దాసరి గణేష్, జి నాగేశ్వరరావు, కే నాగేశ్వరరావు, కే ప్రకాష్ రావు, కే వీరయ్య, ఎర్ర పేరు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర పండుగగా కోటప్పకొండ తిరునాళ్ల

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కోటప్ప కొండ తిరునాళ్ళ రాష్ట్ర పండుగను వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం డాక్టర్.బి. ఆర్.అంబేద్కర్ స్పందన హాల్‌లో జిల్లా కలెక్టర్ కోటప్పకొండ తిరునాళ్ళకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కోటప్ప కొండ తిరునాళ్ళ రాష్ట్ర పండుగగా గుర్తించి తొలిసారి నిర్వహిస్తున్న వేడుకలకు సంబంధించి జిల్లాలో ఎక్కువగా క్వారీలు, గ్రానైట్ పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లో రహదారులు పక్కన పెద్ద సంఖ్యలో నిరుపయోగంగా ఉన్న రాళ్ళను వెంటనే ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా ప్రొక్లెయినర్‌లను వినియోగించి అడ్డుగా ఉన్న రాళ్ళను వెంటనే వెనుకకు జరపాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం వృధా రాళ్ళను, గ్రానైట్ ముక్కలను రహదారులకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనిపై జిల్లా మైనింగ్ శాఖ డిప్యూటీ డైరక్టర్ సత్యనారాయణ, రవాణా శాఖ జిల్లా అధికారి పరందామయ్య, డి.ఎస్.పి రవిచంద్ర కోటప్ప కొండ తిరునాళ్ళ కు సంబంధించి వ్యాపారులు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన క్వారీ, గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులు, పలువురు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిట్నెస్ లేని వాహనాలకు కొండపైకి అనుమతి లేదు

జిల్లా రవాణా శాఖాధికారి టికె పరంధామరెడ్డి

ప్రజాశక్తి - నరసరావుపేట : మహాశివరాత్రి సంధ్భంగా జరుగనున్న కోటప్పకొండ ఉత్సవాలలో ప్రయాణికులను చేరవేసే వాహనాలకు తప్పనిసరిగా ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలని వాహన యజమానులను డ్రైవర్లను జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరందామ రెడ్డి కోరారు. కోటప్పకొండ రోడ్డులోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో సోమవారం వాహన డ్రైవర్లు మరియు యజమానులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతను దృష్టి లో ఉంచుకొని, సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని అవసరమైన ఫిట్నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, పర్మిట్, టాక్స్ మరియు పొల్యూషన్ సర్టిఫికట్స్ ఫోర్స్ లో ఉండేలా చూసుకోవాలన్నారు. తిరునాళ్ళ కు యాత్రికులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా డ్రైవర్లు క్రమ పద్ధతి పాటించాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ బి.సత్యనారాయణ ప్రసాద్, ఎన్. శివ నాగేశ్వరావు వాహన యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు : భారత రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్‌ను సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన రక్షణకు మంచి ఆర్థిక ప్రవర్తన ఇతివృత్తంతో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఫిబ్రవరి 13 వ తేది నుండి 17 వరకు జరుగుతాయన్నారు. డిజిటల్ సేవలలో మోసాలకు గురికాకుండా, డబ్బు నష్ట పోకుండా అప్రమత్తంగా వుండాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ కే.చంద్ర శేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.శివ రామిరెడ్డి, డీఆర్డీఏ పీ.డీ హరిహరనాథ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఈదర రాంబాబు పాల్గొన్నారు.

16న మేడికొండూరులో జాబ్‌మేళా..

ఏ.పి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయ్‌మెంట్ ఎక్సేంజ్, సీడాప్ సంయుక్తంగా ఈ నెల 16న తాడికొండ నియోజకవర్గం, మేడికొండూరు జెడ్పీ హైస్కూల్లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ వంటి 14 సంస్థలు పాల్గొంటాయని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాన్నారు.విద్యార్హతను బట్టి, పోస్టును బట్టి రూ.10వేల నుండి రూ.35 వేలవరకు వేతనం ఉంటుందన్నారు. అదనపు సమాచారం కోసం పి.పి.మనిదీప్ (8074607278)ను సంప్రదించాలన్నారు.

విజ్ఞాన్స్‌వర్సిటీని సందర్శించిన కేంబ్రిడ్జి ప్రతినిధులు



కేంబ్రిడ్జ్ ప్రతినిధులకు పుష్పగుచ్చాలు అందచేస్తున్న లావు రత్తయ్య, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు : ఇంగ్లాండ్‌లోని ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రతినిధులు సోమవారం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులను పుష్పగుచ్చం అందించి సాదరంగా ఆహ్వానించారు. కేంబ్రిడ్జి గ్లోబల్ ప్రోడక్ట్ మేనేజర్ ఇయాన్‌కావ్‌లే మాట్లాడుతూ కేంబ్రిడ్జి ప్రస్తుతం నిర్వహిస్తున్న బెక్ (బీఈసీ) కోర్సుకు బదులుగా కొత్తగా ప్రవేశపెట్టనున్న లింగ్వాస్కిల్స్ గురించి అధ్యాపకులకు వివరించి, దాని మీద అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీతో 9ఏళ్లుగా వారికున్న అనుబంధాన్ని పంచుకోవటంతోపాటు, కేంబ్రిడ్జి నిర్వహించే వివిధ పరీక్షలలో విజ్ఞాన్స్ విద్యార్థులు చూపిస్తున్న ప్రతిభను కొనియాడారు. చైర్మన్ రత్తయ్య సూచనల మేరకు రాబోయే రోజులలో విజ్ఞాన్స్ విద్యార్థులకు పరీక్షలతో పాటుగా స్పీకింగ్, కమ్యూనికేషన్ రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి శిక్షణ ఇవ్వడానికి కషి చేస్తామన్నారు.కార్యక్రమంలో కేంబ్రిడ్జి సౌత్ ఇండియా బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ సామ్యూల్ ఆనంద్‌రాజ్, సౌత్ ఆసియా బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ మనిష్‌పూరి, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలే ఆరోగ్యానికి ఔషధాలు

ప్రజాశక్తి-గుంటూరు : చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే అనేక అనారోగ్య సమస్యలకు అవి ఔషధాలుగా పనిచేస్తాయని ఫుడ్ అండ్ హెల్త్ ఇండిపెండెంట్ సైంటిస్ట్ డాక్టర్ ఖాదర్ వలి అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో 'హెల్త్ బెనిఫిట్స్ ఆఫ్ మిల్లెట్స్' అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖాదర్‌వలి మాట్లాడుతూ మానవాళి సంప్రదాయ ఆహార అలవాట్లను పాటిస్తే ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. చిరుధాన్యాలను ముఖ్య ఆహారంగా తీసుకుంటే వ్యాధుల బారిన పడే అవకాశం ఉండదన్నారు. చిరుధాన్యాల్లో అన్ని పోషక విలువలు, లవణాలు, తక్కువ మోతాదులో ప్రోటీన్లు ఉంటాయన్నారు. రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రాచీన ఆచార వ్యవహారాలను మన తర్వాత తరం వాళ్లకు అందజేయాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. అందరూ ఇంట్లో తయారుచేసిన ఆహార పదార్థాలనే వినియోగించాలన్నారు. విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యతను దష్టిలో ఉంచుకుని విద్యార్థులకు వారంలో ఒకరోజు చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్.రఘునాథన్ పాల్గొన్నారు.